క్లుప్తంగా

వేషధారణ పోటీలకు ఆహ్వానం

మహబూబాబాద్ రూరల్: వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణం లోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో ఈనెల 22వ తేదీ ఉదయం 10:30 గంటలకు బాలరాముని వేషధారణ పోటీలు నిర్వహిస్తున్నామని వాసవి క్లబ్ వైస్ గవర్నర్ వేమిశెట్టి కిశోర్ కుమార్, శ్రీవాసవి దేవాలయ కమిటీ కార్యదర్శి ఇమ్మడి రవికుమార్ గురువారం తెలిపారు. రాముడు, సీత, హనుమంతుడు వేషధారణలో 15ఏళ్ల లోపు వయసు గల బాలబాలికలకు పోటీలకు అర్హులన్నారు. బాలలు వేషధారణ సామగ్రి స్వయంగా సమకూర్చుకోవాలన్నారు. ఆసక్తిగల బాల బాలికలు 98498 38946 వాట్సాప్ నంబరు ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

దరఖాస్తు చేసుకోవాలి

డోర్నకల్: మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో ప్రవేశానికి బాలికలు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ మహ్మద్ రిజ్వానా కోరారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. 5వ తరగతిలో 80సీట్లు భర్తీ చేయనున్నామని, 6నుంచి 10వ తరగతి వరకు ఖాళీల ప్రకారం భర్తీ చేయనున్నామని తెలిపారు. మైనారిటీ విద్యార్థులకు 51, క్రైస్తవులు, జైనులకు 9, బీసీలకు 10, ఎస్సీలకు 5, ఎస్టీలకు 3, ఓసీలకు రెండు సీట్ల చొప్పున కేటాయించినట్లు తెలిపారు. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఫిబ్రవరి 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం



గూడూరు: గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యమని బాల వికాస వ్యవస్థాపక అధ్యక్షుడు బాలక్క అన్నారు. కాజీపేటలోని బాలవికాస కార్యాలయంలో గురువారం గూడూరు మండలం గాజులగట్టులో బాలవికాస ఆధ్వర్యంలో నెలకొల్పిన నీటి శుద్ధీకరణ (వాటర్ ప్లాంట్) ప్రతినిధులకు నిబంధనలకు అనుగుణంగా నిర్వహించినందుకు గాను అవార్డును అందించారు. కార్యక్రమంలో ప్లాంట్ నిర్వాహకులు నాయిని భిక్షపతి, కామగాని శ్రీధర్, చీర మల్లయ్య, చొట చేరాలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ




మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని ఇంటర్ విద్యాశాఖ కార్యాలయంలో గురువారం గెజిటెడ్ అధ్యాపకుల సంఘం క్యాలెండర్‌ను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సమ్మెట సత్యనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో గెజిటెడ్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడు నెలకుర్తి నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కందికొండ బాబు, అసోసియేట్ అధ్యక్షుడు దేశెట్టి యాకన్న, జిల్లా బాధ్యులు బండారి రవి, అనంతుల బాలకృష్ణ, కిరణ్ కుమార్, వీరస్వామి, నాగరాజు, సురేందర్ పాల్గొన్నారు.

అద్దంకి దయాకర్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలి



నెల్లికుదురు: జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అద్దంకి దయాకర్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఇవ్వాలని మాలమహానాడు జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. మండల కేంద్రంలో గురువారం దయాకర్‌కు ఎమ్మెల్సీ నిరాకరించినందుకు నిరసన తెలిపి మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ అధ్యక్షతన అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, దాసరి ప్రకాష్, వెంకటాద్రి, భిక్షపతి, నవీన్, దర్గయ్య, రవి, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ



డోర్నకల్: ఈనెల 19నుంచి ప్రారంభం కానున్న చెకుముకి పోటీల ప్రచార పోస్టర్లను గురువారం జెడ్పీహెచ్ఎస్‌లో డోర్నకల్, కన్నెగుండ్ల హెచ్ఎంలు నర్సింహారావు, ఆంగోత్ లక్ష్మా ఆవిష్కరించారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్ష, కార్యదర్శులు రాజేశ్వర్, భిక్షపతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, బిచ్చు, వసంత రాణి, మంజులత, కమల, భవాని, అమీనా, రమేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం

● ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



అంబేడ్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

కురవి: డోర్నకల్ నియోజకవర్గంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రునాయక్ అన్నారు. గురువారం సీపీఐ కార్యాలయంలో అభినందన సభ, జెడ్పీ హైస్కూల్‌లో అదనపు తరగతి గదుల శంకుస్థాపన, సిద్దార్థ స్కూల్‌లో అంబేడ్కర్ జీవితచరిత్ర పుస్తకాల పంపిణీ, గుడిసెవాసులతో పలకరింపు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో గిరిజన జాతి నాయకులను రాజకీయంగా మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఎదగనీయలేదని విమర్శించాడు. మండలానికి ఇద్దరికి పెత్తనం అప్పగించి వనరులను దోచుకున్నాడన్నారు. 20 ఏళ్లు కష్టపడితే 80ఏళ్లు హాయిగా జీవించవచ్చని విద్యార్థులకు సూచించాడు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ శోధించు, సమీకరించు, పోరాడు అనే మూడు పదాలు తనను నడిపించాయన్నారు. అంబేడ్కర్ ఆలోచన తనను ఎమ్మెల్యేను చేసిందన్నారు. అనంతరం గుడిసెవాసులతో సమావేశం అయ్యారు. పేదలు వేసుకున్న గుడిసెల స్థలాన్ని సర్వే చేసి అర్హులందరికీ వచ్చేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమాల్లో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, కర్లం రాజన్న, నాగేశ్వర్‌రావు, డీఈఓ రామారావు, ఈఈ అరుణ్‌కుమార్, ఏఎంఓ చంద్రశేఖర్, ఎంపీటీసీ చిన్నం భాస్కర్, ఎస్ఎంసీ చైర్మన్ మిర్యాల లక్ష్మయ్య, అంబటి వీరభద్రం, రాజేందర్‌కుమార్, హెచ్ఎం వాహిద్, అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు, అల్వాల కార్తీక్, బొడ్డుపల్లి ఉపేంద్రం, సుధాకర్, రఘు, సామేలు, గుగులోత్ రవినాయక్, శ్రీనివాస్, వెంకన్న, రాంకృష్ణ, ఉమేష్, ఉపేందర్, భద్రయ్య పాల్గొన్నారు.

ఐటీఐ కళాశాలకు భవనం ఇప్పించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న ప్రిన్సిపాల్

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు భవనం ఇప్పించాలని కోరుతూ ఎమ్మెల్యే మురళీనాయక్‌కు కళాశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, సూపరింటెండెంట్ రాజేశ్వర్ గురువారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రైవేట్ భవనంలో కొనసాగుతుందన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయం నడుస్తున్న భవనం ప్రభుత్వ ఐటీఐ కళాశాల కోసం నిర్మించిందన్నారు. అందులో జిల్లా పోలీస్ కార్యాలయం నడుస్తున్నందు వల్ల తాము అద్దె భవనంలో కళాశాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై పలుమార్లు జిల్లా అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లామని తెలిపారు.

గ్రీన్‌ల్యాండ్ల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి



గ్రీన్‌ల్యాండ్‌ను పరిశీలిస్తున్న చైర్మన్, కమిషనర్

మహబూబాబాద్: గ్రీన్‌ల్యాండ్ల పరిరక్షణకు తగు చర్యలు చేపట్టాలని ప్రధానంగా వాటి చుట్టు ఫెన్సింగ్ చేయాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించాడు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ సమీపంలోని గ్రీన్ ల్యాండ్‌ను, ఈదులపూసపల్లి రోడ్డులోగల రాళ్ల వాగు సమీపంలోని గ్రీన్ ల్యాండ్‌ను గురువారం చైర్మన్, అధికారులు సందర్శించి పరిశీలించాడు. గ్రీన్‌ల్యాండ్ ఎటువంటి ఆక్రమణకు గురి కాలేదని అధికారులు చైర్మన్‌కు వివరించారు. కార్యక్రమంలో కమిషనర్ ప్రసన్నరాణి, టీపీఓ నవీన్, కౌన్సిలర్ దండబోయిన వెంకన్న, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు



కలెక్టర్‌ను సన్మానిస్తున్న కౌన్సిలర్లు

డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీలో నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపిస్తూ మున్సిపల్ కౌన్సిలర్లు గురువారం కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును కౌన్సిలర్లు తేజావత్ సంధ్యారాణి, పోటు జనార్దన్‌రావు, కోఆప్షన్ సభ్యులు అజీత్‌మియా, రాంభద్రం కలెక్టర్‌కు అందించారు. గతంలో కమిషనర్లుగా విధులు నిర్వహించిన భట్టు తిరుపతి, కె.శ్రీనివాసరావు హయాంలో పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం అయ్యాయని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో జరిగిన పనులకు, చెల్లింపులకు పొంతన లేదని, కొన్ని పనులను టెండర్లు పిలవకుండా, పాలకవర్గానికి సమాచారం ఇవ్వకుండా నిర్వహించి ఇష్టారాజ్యంగా చెల్లింపులు జరిపారని ఆరోపించారు. విచారణ జరిపి బాధ్యులపై చర్య తీసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్‌ను సన్మానించారు.

కార్యకర్తల సహకారం కావాలి



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

కురవి: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఎల్.లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామిని దర్శించుకున్న అనంతరం డోర్నకల్ నియోజకవర్గ సామాజిక కార్యకర్తల సమావేశం గుగులోత్ భీమానాయక్, వాసునాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉంటున్నానని తెలిపారు. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త సహకారం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాంకుడోత్ మంగీలాల్ నాయక్, బానోత్ చందూలాల్‌నాయక్, బాలాజీనాయక్, వెంటకేష్, సువర్ణపాక సుకేందర్, మాలోత్ శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

పాదయాత్రికులకు ఘన స్వాగతం



వీరన్న సన్నిధికి చేరుకున్న అయ్యప్పస్వాములు

కురవి: కురవికి చెందిన ఐదుగురు వ్యక్తులు అయ్యప్పస్వామి మాలధరించి 12వందల కిలోమీటర్ల పాదయాత్ర చేసి శబరిమలైలోని అయ్యప్పస్వామిని దర్శించుకుని గురువారం తిరిగి కురవికి చేరుకున్న స్వాములకు కురవికి చెందిన అయ్యప్ప భక్తులు ఘన స్వాగతం పలికారు. కురవికి చెందిన మాలధారులు వేమిశెట్టి సంతోష్, సంగెం నాగరాజు, కన్నె గురుమూర్తి, బూర్గుల రాకేష్, కిన్నెర మహేష్ శబరిమల వరకు పాదయాత్ర చేశారు. స్వాగతం పలికిన వారిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు, సత్యసాయి సేవాసమితి మండల కన్వీనర్ సీహెచ్.శ్రీనివాస్, నాగయ్య, సత్యం, మోహన్‌రావు, నాగరాజు, నాగరాజు, నారాయణ పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నం.. తీవ్రగాయాలు



సంఘటన స్థలంలో గాయాలతో యాకన్న

మహబూబాబాద్ రూరల్: మానసిక స్థితి సరిగాలేని ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా తీవ్ర గాయాలైన సంఘటన మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలోని ఏ క్యాబిన్ రైల్వే గేటు సమీపంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ మండలంలోని వేమునూరు గ్రామానికి చెందిన బాషబోయిన యాకన్న ఎలక్ట్రీషియన్ పని చేస్తుంటాడు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలోని ఏ క్యాబిన్ రైల్వే గేటు వద్దకు చేరుకుని రైలు పట్టాల వెంట నడుచుకుంటూ వెళ్లాడు. అంతలోనే డౌన్ లైన్ మీదుగా వస్తున్న గూడ్సు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకునేందుకు యత్నించాడు. దీంతో అతడి కాలికి తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే 108 ద్వారా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. యాకన్న మానసిక స్థితి సరిగాలేనందు వల్ల రైలుకింద పడి ఆత్మహత్య చేసుకునేందుకు వచ్చి ఉంటాడని గ్రామస్తులు తెలిపారు.

ప్రైవేట్ పనులకు ప్రభుత్వ ట్యాంకర్



ఇంటి నిర్మాణం వద్ద నీటి ట్యాంకర్

మరిపెడ రూరల్: మండలంలోని దంటకుంట్లతండా గ్రామ పంచాయతీ పరిధిలో ఓ వ్యక్తి నూతన ఇంటిని నిర్మించుకుంటున్నాడు. నూతన ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం జీపీకి పంపిణీ చేసిన ట్రాక్టర్ ట్యాంకర్‌తో నీటిని సరఫరా చేస్తున్నారు. ఇలా ప్రైవేట్ వ్యక్తులు ఏ కార్యక్రమం చేసిన ట్యాంకర్ వాడుకుంటున్నారని తండా ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం పనులు, మొక్కల పెంపకానికి ప్రభుత్వం ప్రతీ గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ ఇంజన్, ట్రాలీ, ట్యాంకర్ పంపిణీ చేసింది. కానీ పలు గ్రామ పంచాయతీల్లో ట్రాక్టర్‌ను ప్రైవేట్ పనులకు ఉపయోగించుకుంటు గ్రామంలోని పారిశుద్ధ్య పనుల, మొక్కల పెంపకంపై నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. తక్షణమే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మిర్చి కొనుగోళ్లు ప్రారంభించాలి



వినతిపత్రం అందిస్తున్న సంఘాల నాయకులు

కేసముద్రం: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో మిర్చి కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని పలు రైతు సంఘాల నాయకులు, మార్కెట్ సూపర్‌వైజర్ రాజేందర్‌కు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. మిర్చి ఖరీదులో కమిషన్ లేకుండా తీసుకోవాలని, వంద గ్రాముల తుకానికి డబ్బులు కట్టివ్వాలని, గన్నీ బ్యాగులకు ఖరీదు ఇవ్వడంతోపాటు, ఖరీదు చేసిన రోజునే రైతులకు డబ్బులు చెల్లించాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో చెన్నారెడ్డి, యాకుబ్‌రెడ్డి, తోట వెంకన్న, ఆకుల సుధాకర్, మార్తనేని పాపారావు, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

కూలి రేట్లు పెంచాలని నిరసన



ధర్నా చేస్తున్న కార్మికులు

గార్ల: కూలిరేట్లు పెంచాలని కోరుతూ భవన నిర్మాణ రంగ కార్మికులు గురువారం గార్లలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు మాట్లాడారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని, 45 ఏళ్లు దాటిన కార్మికులకు ఆసరా పింఛన్ ఇవ్వాలని, అర్హులైన కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాపీ మేస్త్రీలు జడ శ్రీను, మౌలానా, వీరయ్య, సత్యం, లల్లు, వెంకన్న, రవీందర్, ఎల్లయ్య, మాధవరావు, లాలు పాల్గొన్నారు.

కేసు నమోదు

నెల్లికుదురు: ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్‌ను ఆటో ఢీకొట్టిన ఘటనలో ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.క్రాంతికిరణ్ గురువారం తెలిపాడు. మహబూబాబాద్‌కు చెందిన కమటం రవి గోల్డ్ స్మిత్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 15న మండలంలోని మదనతుర్తి గ్రామంలో బంగారు ఆభరణాలను డెలివరీ చేసి తిరుగు ప్రయాణంలో మండలంలోని వావిలాల గ్రామ పరిధిలోని పెట్రోల్ పంపు పరిధిలోకి వచ్చాడు. మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన వరికొప్పుల నాగరాజు తన ఆటోను నెల్లికుదురు వైపు వస్తు అజాగ్రత్తగా నడిపి ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్‌ను ఢీకొట్టడంతో మోటార్ సైకిల్‌పై ఉన్న రవి తీవ్రంగా గాయపడ్డాడు. వరంగల్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు బాధితుడి కుమారుడు కమటం జయంత్ ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపాడు.

బాలికల హక్కులపై అవగాహన సదస్సు

కేసముద్రం: మండలంలోని పెనుగొండ హైస్కూల్‌లో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావోపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ మాట్లాడుతూ.. బాలికలు తమకున్న హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం యాదగిరి, గురునాథం, అంజయ్య, సంధ్యారాణి, రాకేష్ పాల్గొన్నారు.

24న వాహనాల వేలం

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలకు శుక్రవారం వేలంపాట నిర్వహించాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల తేదీలో మార్పు చేశామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి.చిరంజీవి గురువారం తెలిపాడు. ఎక్సైజ్ శాఖ వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్‌రావు, జిల్లా ఎక్సైజ్ అధికారి బి.కిరణ్ నాయక్ ఆదేశాల మేరకు ఈనెల 24వ తేదీ బుధవారం ఉదయం 11గంటలకు పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహిస్తామన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి



గార్ల: ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



మహబూబాబాద్ రూరల్: ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



డోర్నకల్: నివాళులర్పిస్తున్న నాయకులు



కురవి: బలపాలలో..

టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా గురువారం అభిమానులు, టీడీపీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. - సాక్షి నెట్‌వర్క్

సంక్షిప్త సమాచారం

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం



గూడూరు: టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతుందని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ధనసరి రమేష్ అన్నారు. మండలంలోని మచ్చర్ల జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం సంఘం 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బత్తుల శ్రీనివాస్, తేజావత్ రవీందర్,సూర్యనారాయణ, ప్రభాకర్, రాజు,అనిల్‌కుమార్, దేవేందర్, జ్యోతి, సంధ్య, చందా, యాకూ పాల్గొన్నారు.

లెనిన్, మార్క్స్ పేర్లు తొలగించాలి

కురవి: గుంటూరుకారం సినిమాలో విలన్స్‌కు కారల్‌మార్క్స్, లెనిన్ పేర్లను పెట్టడం అన్యాయమని, వెంటనే ఆ పేర్లను తొలగించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. విలన్స్‌కు మహనీయుల పేర్లు పెట్టడాన్ని ఖండించాలన్నారు. కార్యక్రమంలో మనోజ్, శివ, సురేష్, రాహుల్, సందీప్, రాజు పాల్గొన్నారు.

నివాళి

కురవి: సీపీఐ కురవి మాజీ కార్యదర్శి, అమరుడు నారాయణ సురేందర్‌కుమార్(సూరి) ద్వితీయ వర్ధంతి సందర్భంగా కురవిలోని సీపీఐ కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి కర్లం రాజన్న, నాయకులు నాగేశ్వర్‌రావు, వెంకన్న, రమేష్, సారయ్య, సత్యం, నాగరాజు, ఉప్పలయ్య, మహేష్ పాల్గొన్నారు.

అక్షింతల పంపిణీ

మరిపెడ రూరల్: మరిపెడ మండలం గుండెపుడిలో గ్రామానికి శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ నుంచి వచ్చిన అయోధ్య సీతారామస్వామి వారి అక్షింతలను గురువారం గ్రామంలోని ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బింగి రమేష్, పెద్దలు పసలాది మల్లారెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బిల్లు ప్రవేశపెట్టాలి

నెల్లికుదురు: ప్రధాన మంత్రి మోదీ పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గిరగాని బిక్షపతి గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాట్లాడారు. బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పిస్తే ఏ పార్టీ కూడా బీసీలను సీఎం, పీఎం చేయాల్సిన అవసరం లేదన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

చిన్నగూడూరు: మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మెట్టు బచ్చులు(72) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ వెంకటరమణ, మండల నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థికసాయం అందజేశారు.

రక్త పరీక్షలు చేయించుకోవాలి



దంతాలపల్లి: మండల కేంద్రంలో ప్రజా వైద్యశాలలో ప్రజలు రక్త పరీక్షలు చేయించుకోవాలని వైద్యురాలు చైతన్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని వైఆర్‌జీ కేర్ లింక్ వర్కర్స్ స్కీం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురికి హెచ్ఐవీ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దర్శనాల సుస్మిత, జ్యోతి, ముస్తాఫా, మనీషా, సంధ్య పాల్గొన్నారు.

రేపటినుంచి సామాజిక తనిఖీ

నర్సింహులపేట: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై శనివారం నుంచి సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ భారతి గురువారం తెలిపారు.

కూలి రేట్ల పెంపు

నెహ్రూసెంటర్: లారీ ట్రాన్స్‌పోర్ట్ హమాలీ కార్మికుల కూలి రేట్ల పెంపునకు ఏఐటీయూసీ, యాజమాన్యాల మధ్య ఒప్పందం కుదిరినట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.అజయ్‌సారథి రెడ్డి గురువారం తెలిపారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్స్, ఐరన్ షాపుల యజమానులు వేమిశెట్టి సోమయ్య, ప్రతాపని పాండురంగయ్య, ప్రొద్దుటూరి భాస్కర్‌రావు, వేమిశెట్టి వెంకన్న, బోనగిరి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలే విగ్రహ పనులు ప్రారంభం



తొర్రూరు రూరల్: మండలంలోని అరిపిరాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో త్వరలో సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు మండల నాయకుడు తలారి అశోక్ అన్నారు. గురువారం మండలంలోని అరిపిరాల స్కూల్‌లో 1997–98 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులంతా కలిసి సావిత్రిబాయి పూలే విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎం బీవీ రావు, స్కూల్ చైర్మెన్ ఉప్పలయ్య, పూర్వ విద్యార్థులు రమేష్, భిక్షమాచారి, ఏల్లయ్య, సోమేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.